క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాళ్లపాక


వెలుగొండయ్య

పొదిలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పొదిలికి చెందిన విద్యావేత్త తాళ్లపాక వెలుగొండయ్య నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామక పత్రాలు అందినట్లు వెలుగొండయ్య తెలిపారు. దేశ రాజకీయ చరిత్రలోనే బీసీలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిన ఏకైక సీఎం జగన్ మోహనరెడ్డి మాత్రమే అన్నారు. బీసీ కులాల్లోని అందరినీ ఐక్యం చేసి జగన్‌ను తిరిగి సీఎం చేసుకునేలా తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన పార్టీ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, టీటీడీ మాజీ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిలకు వెలుగొండయ్య కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా రమణయ్య


కట్టా రమణయ్య (ఫైల్)

కొనకనమిట్ల: వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా మండలంలోని వాగుమడుగు పంచాయతీ అంబాపురం గ్రామానికి చెందిన కట్టా రమణయ్య యాదవ్‌ను నియమించారు. ఆ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామక పత్రం వచ్చినట్లు రమణయ్య యాదవ్ పేర్కొన్నారు. తనకు బీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేసేందుకు సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు కేపీ నాగార్జునరెడ్డి, అన్నా రాంబాబు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభ్యర్థులు అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల విజయం కోసం పని చేస్తామని రమణయ్య యాదవ్ పేర్కొన్నారు.

పోలీసులపై తెలుగు తమ్ముళ్ల రుబాబు

మార్కాపురం: మార్కాపురంలో సోమవారం టీడీపీ అభ్యర్థి నామినేషన్ సందర్భంగా తెలుగు తమ్ముళ్లు పోలీసులపై కోర్టు సెంటర్‌లో రుబాబు ప్రదర్శించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఆర్‌ఓ కార్యాలయంలోకి అభ్యర్థితో సహా ఐదుగురికి మాత్రమే అనుమతి ఉంది. అన్నీ వాహనాలను 100 మీటర్ల దూరంలో పెట్టుకుని ఆర్‌ఓ కార్యాలయానికి రావాలి. అయితే టీడీపీ కార్యకర్తలు కోర్టు సెంటరు వరకూ రయ్..మంటూ వాహనాల్లో వచ్చి అభ్యర్థితో పాటు ఆర్‌ఓ కార్యాలయంలోకి వెళ్లేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. సీఐ ఆవుల వెంకటేశ్వర్లుతో పాటు ఎస్పీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో టీడీపీ కార్యకర్తలు పోలీసులపై రుబాబు ప్రదర్శించి వారిని తోసుకుంటూ లోపలికి వెళ్లేందుకు యత్నించారు. పోలీసులు ఓర్పుతో సంయమనంతో వ్యవహరించి వారిని అడ్డుకున్నారు.

పాలిసెట్ విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యం

మార్కాపురం రూరల్: ఈ నెల 27న జరిగే పాలిసెట్ పరీక్షల్లో మార్కాపురం కేంద్రంగా పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు డాక్టర్ సామ్యుల్ జార్జి ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత బస్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్, ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ రాజబాబు తెలిపారు. గిద్దలూరు, దోర్నాల నుంచి పరీక్ష కేంద్రాలకు ఈ సౌకర్యం ఉందన్నారు. గిద్దలూరు ప్రాంతం వారు పుష్పకుమార్ 73866 26904, వెంకటేశ్వరరావు 84999 82123, దోర్నాల పరిసర ప్రాంతాల విద్యార్థులు ఖాదర్‌ఖాన్ 82473 98357, యర్రగొండపాలెం విద్యార్థులు సురేష్‌కుమార్ 99660 10015, త్రిపురాంతకం విద్యార్థులు జయదేవ్ 90000 94136 నంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

రాష్ట్రాభివృద్ధికి జగన్‌ను గెలిపించుకుందాం


ఎమ్మెల్యే అన్నాకు ఘన స్వాగతం పలుకుతున్న మహిళలు, వైఎస్సార్ సీపీ నాయకులు

తర్లుపాడు: రాష్ట్రాభివృద్ధి కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబు స్పష్టం చేశారు. మండలంలోని గానుగపెంట, పోతలపాడు, లింగారెడ్డి కాలనీ, మేకలవారిపల్లి, కలుజువ్వలపాడులో గురువారం విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం అందించిన సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నాకు ప్రజలు పార్టీ కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. యువకులు బాణసంచా కాల్చి సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపాలంటే మరోమారు సీఎంగా జగనన్నను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వైఎస్సార్ సీపీ చిత్తశుద్ధితో కృషి చేసిందన్నారు. చంద్రబాబు మోసపూరిత మాటలను నమ్మితే రాష్ట్ర భవిష్యత్తు అంధకారమేనంటూ హెచ్చరించారు. ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థినైన తనను ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఏపీ పొల్యూషన్ బోర్డు సభ్యులు వెన్న హనుమారెడి మాట్లాడుతూ మంచి మనిషి అన్నా రాంబాబును అభివృద్ధి ప్రదాత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో మార్కాపురం నియోజకవర్గ ప్రజలు గెలిపించాలని కోరారు. ముందుగా ఆయా గ్రామాల్లో పోతలపాడు సర్పంచ్ గాయం శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ కె.చెన్నకేశవులు, గానుగపెంట సర్పంచ్ తిరుపతమ్మ, పార్టీ నాయకులు బాలయ్య, కలుజువ్వలపాడు సర్పంచ్ శిరీషాదాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మందా కొండారెడ్డి, నాయకులు వెలుగొండారెడ్డి, సుబ్బారెడ్డి, కేశవరెడ్డి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, ఎమ్మెల్యే అన్నాకు ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ ఇందిర, పార్టీ అధ్యక్షుడు మురారి, ఎక్స్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వం పేదల పక్షం


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్: జగనన్న ప్రభుత్వం ఎప్పటికి పేదల పక్షంగా పాలన అందిస్తోందని గిద్దలూరు అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని కొప్పువారి వీధి, పాండురంగారెడ్డి నగర్, నటరాజ్ థియేటర్ వీధి, గాంధీబొమ్మ సెంటర్‌లోని ఎస్‌పీజీ పాలెం వంటి ప్రధాన వీధుల్లో గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలన్నారు. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే సమయంలో ఒక్కసారి ఆలోచన చేసి బాధ్యతగా ఓటు వేయాలని కోరారు. గడప గడపకు ప్రభుత్వ పథకాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని గుర్తుచేశారు. జగనన్న ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను గురించి ప్రతి ఒక్క వ్యాపారస్తుడి వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్‌వలి, బేల్దారి యూనియన్ నాయకుడు సురేష్‌ల ఆధ్వర్యంలో సుమారు 100 మంది బేల్దారి కూలీలు వైఎస్సార్ సీపీకి మద్దతు పలుకుతూ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు. వీరితో పాటుగా అంబవరం గ్రామ పంచాయతీలోని 9వ వార్డు మెంబర్ చిన్న నరసింహులు పార్టీలో చేరారు. చైర్మన పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ, వైఎస్సార్ సీపీ యువజన నాయకులు వేమిరెడ్డి రామచంద్రారెడ్డి, కౌన్సిలర్లు, దొంతా లక్ష్మీదేవి, మానం బాలిరెడ్డి, పెద్దవలి, వైఎస్సార్ సీపీ నాయకులు నంద్యాల బాలు, చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, గుల్లా రామకృష్ణారెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు గర్రె చిరంజీవి, బాదం గోపాల్, పర్చూరి నాగేశ్వరరావు, కోటా సత్యనారాయణ, కోటా రఘు, పోలేపల్లె శివ, కాపు సంఘ నాయకులు కావేటి ఈశ్వర్‌నాయుడు, ముద్దర్ల శ్రీను, జానకి రంగనాయకులు, ఓబులరావుయాదవ్, దేమా శ్రీరాములు యాదవ్, పాలుగుళ్ల నరసింహారెడ్డి, సునీల్‌రెడ్డి, షేక్ మస్తాన్‌వలి, బాలచెన్నయ్య, బండారు నిర్మలాదేవి, బెల్లం రమాదేవి, మైనార్టీ నాయకులు గఫూర్, లతీఫ్‌ఖాన్, టైలర్‌బాషా, దళిత సంఘ నాయకుడు మత్తయ్య, జయరావు, సూరేపల్లె రామకృష్ణ, నూర్‌బాషా సంఘ నాయకులు పీరయ్య, బాషా, హుస్సేన్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే పేదల జీవితాల్లో వెలుగులు


బేస్తవారిపేటలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేపీ సిస్టర్స్

బేస్తవారిపేట: స్థానిక తహసీల్దార్ కార్యాలయం రోడ్డు, పాపాయిపల్లె, సోమవారిపేట, జంక్షన్‌లో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పనరెడ్డి, మరదలు శ్రీలత, సోదరిలు పద్మ, అరుణ, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి సతీమణి నారాయణమ్మలు గురువారం ముమ్మరంగా ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే పేదల జీవితాల్లో వెలుగులు వచ్చాయని, జగనన్న పథకాలు పేద, మధ్య తరగతి ప్రజలకు అండగా నిలిచాయన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా కేపీ నాగార్జునరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పి.ఈశ్వరరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఖాజామీయా, గుంటి స్వప్న, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ధర్మకర్త బొంతల లక్ష్మణస్వామి గుప్తా, ఎంపీటీసీ సభ్యులు దగ్గుబాటి నాగమణి, నాయకులు చిట్టె మల్లికార్జున, పుండరీ, డి.నరసయ్య, బొగ్గు శ్రీహరి, సాల్వ శేఖర్, రంగస్వామి, మురళి, బి.పాండు, వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ కె. రంగయ్య, వార్డ్ మెంబర్‌లు, సచివాలయ కన్వీనర్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కాపురాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం..


ప్రచారంలో పాల్గొన్న అన్నా దుర్గాకుమారి

మార్కాపురం టౌన్: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబును గెలిపించుకుందామని అన్నా రాంబాబు సతీమణి అన్నా దుర్గాకుమారి ప్రజలను కోరారు. గురువారం ఆమె పట్టణంలో 18వ బ్లాక్ పరిధిలోని ఎస్‌సీ, బీసీ కాలనీ, కరెంటు ఆఫీసు బ్యాక్ సైడ్, ఆంజనేయస్వామి గుడి, వాటర్ ట్యాంకు ఏరియాల్లో ఆమె ప్రచారం చేశారు. ప్రజలకు అండగా ఉండి మంచిచేసే అన్నా రాంబాబుకు, డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు మే 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే తన భర్త అన్నా రాంబాబు రాజకీయాల్లోకి వచ్చారన్నారు. ఆమె వెంట మున్సిపల్ చైర్మన్ కృష్ణ సతీమణి, మాజీ కౌన్సిలర్ లీలావతి, వైస్ చైర్మన్–2 అంజమ్మ శ్రీనివాసులు, డాక్టర్ కనకదుర్గ, దారివేముల హర్షిత, దొడ్డ భాగ్యలక్ష్మి, కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి, మల్లాపురం దేవకరుణమ్మ, రోజ్‌లిడియా, కామిశెట్టి సురేష్, పత్తి రవిచంద్ర, వెంకటరెడ్డి, ఉత్తమ్‌లతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలి

- ఎమ్మెల్యే కేపీ సతీమణి కల్పనారెడ్డి


కంభం ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కేపీ సతీమణి కల్పనారెడ్డి

కంభం: రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవడం ప్రతి ఒక్కరూ సహకరించాలని గిద్దలూరు నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పనారెడ్డి కోరారు. గురువారం కంభం పంచాయతీ పరిధిలోని అర్బన్ కాలనీలో కుటుంబ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డిని, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కందులాపురం పంచాయతీ పరిధిలోని కల్కిభగవాన్ లైను, నెహ్రూ బజారు, రామాలయం వీధి, కందులాపురం కాలనీలో వైఎస్సార్ సీపీ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేశారు. రెండు చోట్ల జరిగిన ప్రచార కార్యక్రమంలో కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య, కందులాపురం సర్పంచ్ బత్తుల తిరుపాలమ్మ (రజని), అర్ధవీడు జెడ్పీటీసీ చెన్ను విజయ, చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, కో ఆప్షన్ సభ్యుడు సలీం, వైస్ ఎంపీపీ రామ్మూర్తి, ఎంపీటీసీ రఫీ, కృష్ణ, సద్దాం, హుస్సేన్ బాషా, శివారెడ్డి, నేరెళ్ల శ్రీను, సబ్బసాని సాంబశివారెడ్డి, తలపాటి అంకయ్య, గురవయ్య, ఖాసిం, అఫ్రోజ్, ప్రభాకర్, రసూల్, జేమ్స్, శ్రీనివాసాచారి, సుందరరావు, కొత్తూరు, జాన్ సైమన్ పాల్గొన్నారు.

అన్నా రాంబాబు నామినేషన్ దాఖలు


నామినేషన్ దాఖలు చేస్తున్న అన్నా రాంబాబు

మార్కాపురం: మార్కాపురం అసెంబ్లీ స్థానానికి నామినేషన్ చివరి రోజైన గురువారం మొత్తం 16 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ రాహుల్ మీనా తెలిపారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా అన్నా వెంకట రాంబాబు తమ నామినేషన్ పత్రాలను ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషేర్ ఆలీబేగ్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా భద్రీనాథ్, పార్టీ నాయకులు బండి కృష్ణారెడ్డి, లయోలా చెంచిరెడ్డి, ఉస్మాన్‌లతో కలిసి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. టీడీపీ అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా జావేద్ అన్వర్‌తో పాటు పలువురు ఇండిపెండెంట్లు వివిధ పార్టీల తరఫున నామినేషన్ దాఖలు చేశారు. సీఐ ఆవుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

బేస్తవారిపేట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఈ నెల 27న ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పార్వతి తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, జెడ్పీటీసీ సభ్యుడు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో అజెండా లేకుండా సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక


నాయకులను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న అన్నా రాంబాబు


శ్రీలత సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న టీడీపీ నాయకులు


కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

బేస్తవారిపేట: మండలంలోని ఆర్.కొత్తపల్లెకు చెందిన టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కుందూరు కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ కండువాలతో సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, బేస్తవారిపేట సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడు బారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు తిరుపతయ్యగౌడ్, అల్లూరయ్య, నాయకులు పాల్గొన్నారు.

అర్ధవీడు (బేస్తవారిపేట): మండలంలోని మాగుటూరు, యాచవరం గ్రామాల్లో బీసీ, ఎస్సీ 15 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరాయి. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి శ్రీలత వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కాపురం: పట్టణ శివారులోని ఏకలవ్య కాలనీలో 20 టీడీపీ కుటుంబాల వారు ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే అన్నా రాంబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వార్డు ఇన్‌చార్జి పీవీ నాయుడు, గుంటక వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో డొక్క రామయ్య, శాంతకుమార్, ఎస్.గురవయ్య, దాస్, పెద్దన్నలతో పాటు పలువురు వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అన్నా రాంబాబు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో కార్యకర్తలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని, ఎప్పుడైనా సమస్య వస్తే తన దృష్టికి తేవాలన్నారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు.


ఒందుట్లలో కల్పనారెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కుటుంబాలు

బేస్తవారిపేట: మండలంలోని ఒందుట్లలో 40 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరాయి. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పనారెడ్డి టీడీపీ కుటుంబాలకు వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, బేస్తవారిపేట, అర్ధవీడు జెడ్పీటీసీలు బీవీ రాజయ్య, చెన్ను విజయ, మాజీ జెడ్పీటీసీ చిలకల జయమ్మ, మాజీ వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొల్లా బాలిరెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ కుమారుడు సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.